విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189




TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   బుధవారం 23 అక్టోబర్ 2024   పేజీలు : 4 వెల : 2.00

## మూసీ నిర్వాసితులకు ఇండ్ల జాగాలు!




మూసీ నిర్వాసితులకు ఔటర్? రింగ్? రోడ్డు వెంట ఇండ్ల జాగాలు ఇవ్వాలని సర్కారు భావిస్తున్నది.ఇప్పటికే మూసీలో ఇండ్లు ఖాళీ చేసి వెళ్తున్న నిర్వాసితులకు డబుల్?బెడ్?రూం ఇండ్లతో పాటు రూ.25వేల చొప్పున నగదు, ఉపాధి కోసం రూ.2 లక్షల లోన్లను ప్రభుత్వం అందజేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఇండ్ల జాగాలు కూడా ఇవ్వాలని యోచిస్తున్న ప్రభుత్వం, ఈ నెల 26న కేబినెట్?లో నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. కాగా, ఒక్కో కుటుంబానికి 150 నుంచి 200 చదరపు గజాల చొప్పున ప్లాట్?అందజేసే అవకాశముందని, దీని విలువ రూ.25 లక్షల నుంచి రూ. 30 లక్షల దాకా ఉంటుందని అధికారవర్గాలు అంటున్నాయి.మూసీ పునరుజ్జీవంలో ఇండ్లు కోల్పోతున్న నిర్వాసిత కుటుంబాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పటికే నిర్వాసితులకు 15 వేల డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం ఒక్కో ఇంటికి రూ. 8 లక్షల చొప్పున సుమారు రూ. 1200 కోట్లను మూసీ రివర్ ఫ్రంట్? కార్పొరేషన్? నుంచి హౌసింగ్ డిపార్ట్ మెంట్ కు ఫండ్స్? బదిలీ చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఇండ్లను వీడి వెళ్తున్న నిర్వాసితులకు ఆఫీసర్లు డబుల్ బెడ్?రూం?ఇండ్లను అప్పగిస్తున్నారు. అటు నిర్వాసితుల సంక్షేమం కోసం సెర్ప్?సీఈవో అధ్యక్షతన 14 మంది సభ్యులతో జీవనోపాధి కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మూసీ రివర్ డెవలప్?మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ దాన కిశోర్ మెంబర్ కన్వీనర్?గా ఉన్న ఈ కమిటీ ద్వారా మహిళా స్వయం సహాయ సంఘాలకు వడ్డీ లేని రుణాల అందజేయడంతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కల్పించేందుకు అర్హులను గుర్తిస్తున్నారు. విద్యార్థులకు సమీపంలోని స్కూళ్లు, గురుకులాల్లో ప్రవేశాలు కల్పించడంతోపాటు చిన్నారులను అంగన్ వాడీల్లో చేర్పిస్తున్నారు. ఈ చర్యలతో పలువురు నిర్వాసితులు ఇండ్లను వీడేందుకు ముందుకు వస్తున్నప్పటికీ చాలామంది సంశయిస్తున్నారు. దీంతో నిర్వాసితులకు బంపర్?ఆఫర్? ఇవ్వాలని సర్కారు భావిస్తున్నది. ఇందులో భాగంగానే రివర్?బెడ్?, బఫర్ జోన్లలో ఉన్న ఇండ్లను ఖాళీ చేసేవాళ్లకు ఆర్?అండ్?ఆర్? ప్యాకేజీ కింద నగరం నాలుగు వైపులా ఔటర్?రింగ్? రోడ్డు వెంట ఇండ్ల జాగాలు ఇవ్వాలని ఆలోచిస్తున్నది. కాగా, మూసీ రివర్ బెడ్ , బఫర్ జోన్ పరిధిలో దాదాపు 13 వేలకు పైగా కుటుంబాలు ఉన్నట్టు ఇప్పటికే ఆఫీసర్లు లెక్కతేల్చారు. ఒక్కో కుటుంబానికి 150 నుంచి 200 చదరపు గజాల చొప్పున అందజేసినా 600 నుంచి 700 ఎకరాల భూమి అవసరమని అంచనా వేస్తున్నారు. ఒక్కో ప్లాట్? విలువ రూ.25 లక్షల నుంచి రూ. 30 లక్షల దాకా ఉండే అవకాశమున్నందున నిర్వాసితులు మూసీ వీడేందుకు ముందుకు వచ్చే అవకాశముందని భావిస్తున్నారు. కాగా, ఈ నెల 26న జరగనున్న కేబినెట్? మీటింగ్?లో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్టు ఆఫీసర్లు చెప్తున్నారు.

## సంచలనం రేపుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడి హత్య..



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడి హత్య సంచలనం రేపుతోంది. కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలకంగా వ్యవహిస్తున్న మాజీ ఎంపీటీసీని విచక్షణా రహితంగా కత్తులతో నరికి చంపడం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. జాబితాపూర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ మారు గంగారెడ్డి ఉదయం పని నుంచి ఇంటికి వెళ్లేందుకు ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. అయితే కొన్ని రోజులుగా అతణ్ని చంపేందుకు పథకం రచించిన గుర్తుతెలియని దుండగలు.. ఉదయం గ్రామానికి చేరిన కాంగ్రెస్ నేత గంగారెడ్డిని ఒక్కసారిగా కారుతో ఢీకొట్టారు. గంగారెడ్డి కిందపడిపోగానే అతనిపై దాడి చేసి తీవ్రంగా కొట్టారు. అనంతరం తమ వెంట తెచ్చుకున్న కత్తులతో విచక్షణా రహితంగా నరికారు. కత్తులతో కడుపులో పొడిచారు. దీంతో అతని తీవ్రగాయాలు అయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు, కుటుంబసభ్యులు రక్తపు మడుగులో పడి ఉన్న గంగారెడ్డిని హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు గంగారెడ్డి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధరించారు. ఈ ఘటన జిల్లావ్యాప్తంగా సంచలనంగా మారింది.అయితే హత్య గురించిన తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హుటాహుటిన ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. ఆయనతోపాటు కాంగ్రెస్ శ్రేణులు సైతం ఆస్పత్రి వద్దకు భారీగా చేరుకున్నారు. గంగారెడ్డిని హత్య చేయడంపై వారంతా ఆస్పత్రి ఎదుట నిరసనకు దిగారు. తన అనుచరుడిని హత్య చేయడం అంటే తనను కూడా హత్య చేసినట్లే అని ఎమ్మెల్సీ అన్నారు. క్రీయాశీలకంగా పార్టీలో పని చేస్తే చంపేస్తారా అంటూ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. నిందితులను పట్టుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. పెద్దఎత్తున కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు భారీగా నిలిచిపోవడంతో వాటిని బైపాస్ మీదుగా మళ్లిస్తున్నారు. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో జాబితాపూర్ గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. భారీగా మ్నోహరించిన పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా చర్యలు చేపట్టారు. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేశారు. గంగారెడ్డి హత్యకు రాజకీయ కక్షలా లేక మరైదేనా విషయం ఉందా అనే పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

## గ్రేటర్ వాసులకు బిగ్ అలర్ట్..
### శుక్రవారాల్లో నీటి సరఫరా బంద్!



హైదరాబాద్ మహానగరంలో రెండు రోజులు తాగునీరు సరఫరాకు అంతరాయం కలుగనుంది. కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లయి ఫేస్-3లోని 2375 ఎంఎం డయా ఎంఎస్ పంపింగ్ మెయిన్‌కు లీకేజీ ఏర్పడినట్లు అధికారులు గుర్తించారు.దీనిని అరికట్టడానికి మరమ్మతు పనులు చేపట్టారు. దీనిలో భాగంగా అక్టోబర్ 24వ తేదీ (గురువారం) ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు అంటే అక్టోబర్ 25వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటల వరకు మరమ్మత్తు పనులు చేయనున్నారు. ఈ కారణంగా 24 గంటల పాటు రిజర్వాయర్ ప్రాంతాల్లోని వివిధ ఏయియాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ముందుగానే నీళ్లు అధికంగా పట్టుకుని పొదుపుగా వాడుకోవాలని నగర వాసులకు అధికారులు సూచించారు.ఏయే ప్రాంతాల్లో అంతరాయం ఏర్పడుతుందంటే..శాస్త్రిపురం, బండ్లగూడ, భోజగుట్ట, షేక్‌పేట, జూబ్లీహిల్స్, సరూర్‌నగర్, వాసవీ రిజర్వాయర్లు, ఫిలింనగర్, ప్రశాసన్‌నగర్, తట్టిఖానా, లాలాపేట్, సాహేబ్‌నగర్, ఆటోనగర్, సైనిక్‌పురి, మౌలాలి, 9 నంబర్, కిస్మత్‌పూర్, గచ్చిబౌలి, దేవేంద్రనగర్, మధుబన్, దుర్గానగర్, బుద్వేల్, మాదాపూర్, అయ్యప్ప సొసైటీ, కావూరి హిల్స్, స్నేహపురి, కైలాసగిరి, సులేమాన్ నగర్, గోల్డెన్ హైట్స్, పెద్ద అంబర్‌పేట తదితర ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచనలు జారీ చేశారు.ఆపరేషన్ మ్యాన్ హెూల్స్.. మూడున్నర లక్షల మ్యాన్ హెూళ్లు క్లీనింగ్‌కు కార్యచరణ...మరోవైపు డ్రైనేజీ వ్యవస్థను కూడా పునరుద్ధరించేందుకు వాటర్ బోర్డు అధికారులు సమాయాత్తమవుతున్నారు. 90 రోజుల స్పెషల్ డ్రైవ్లో ప్రతి మ్యాన్ హెూల్‌ను శుభ్రం చేయాలని నిర్ణయించింది. నగరంలోని మొత్తం మూడున్నర లక్షల మ్యాన్ హెూళ్లు క్లీన్ చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నట్టు వాటర్ బోర్డు ఎండీ అశోక్‌రెడ్డి వెల్లడించారు. రోజుకు 400 మ్యాన్ హెూల్స్ క్లీనింగ్ చేయాలని క్షేత్రస్థాయిలో సిబ్బందిని ఆదేశించినట్లు ఆయన చెప్పారు. ఇందుకోసం 25 స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఒక్కో టీమ్‌లో ఐదుగురు సిబ్బంది ఉంటారు. క్లీనింగ్ కోసం 200 ఎయిర్ టెక్ మెషీన్లు వినియోగిస్తున్నట్లు అశోక్ రెడ్డి వెల్లడించారు. పూడిక తీశాక వ్యర్థాలను తరలించడానికి మరో 140 సిల్ట్ క్యారియర్ వాహనాలను గ్రౌండ్ లెవల్‌లోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు.


## యాదాద్రి అధికారులు సంచలన నిర్ణయం..!



యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి ఆలయ అధికారులు భక్తులు షాక్ ఇచ్చారు. ఇక నుంచి ఆలయంలో ఫొటోలు, వీడియోలు తీయడాన్ని నిషేదించారు. ఈ విషయాన్ని ఆలయ ఈవో భాస్కర్ రావు మంగళవారం అధికారికంగా ప్రకటించారు. తెలంగాణలోని పుణ్యక్షేత్రాల్లో యాదాద్రి ఆలయం అతి ముఖ్యమైనది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దీనిని నిర్మించారు. రోజూ దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో జ్ఞాపకంగా ఉంటాయని ఫొటోలు, వీడియోలు తీసుకుంటుంటారు. దీంతో ఆలయ ప్రతిష్టకు భంగం కలగకుండా, భక్తుల మనోభావాలు, విశ్వాసానికి ఆటంకం ఏర్పడకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ అధికారులు చెబుతున్నారు. అయితే, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు మాడవీధుల్లో ఫ్యామిలీ ఫొటోలు దిగితే తమకేం అభ్యంతరం లేదని తెలిపారు. ఇదిలా ఉంటే.. యాదగిరిగుట్టపై ఉన్నటువంటి అర ఎకరం స్థలాన్ని 4.03 ఎకరాలకు విస్తరించి ఆలయ నిర్మాణం చేశారు. ఇందుకు నాటి ప్రభుత్వం దాదాపు రూ.1200 కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## దూసుకొస్తున్న వాయుగుండం..
### ఈ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ప్రస్తుతం తూర్పు మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం కేంద్రీకృతమైంది. పారాదీప్‌కు 730కి.మీ, బెంగాల్ ఐలాండ్‌కు 770కి.మీ, బంగ్లాదేశ్ కేపు పారాకు 740కి.మీ దూరంలో కేంద్రీకృతమైన వాయుగుండం రేపటికి తుఫాన్‌గా బలపడనుంది.తుఫాన్‌కు 'దానా'గా నామకరణం చేయనుంది ఐఎండీ.. ఎల్లుండి ఒడిశా, బెంగాల్ తీరాల సమీపానికి తుఫాన్ చేరుకుంటుందని ఐఎండీ అంచనా వేసింది.. తుఫాన్ నేపథ్యంలో ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది.. రేపు, ఎల్లుండి ఉత్తర కోస్తాకు భారీ వర్ష సూచన చేసింది ఐఎండీ. తీరం వైపు వెళ్లే కొద్దీ తుఫాన్ మరింత బలపడనున్నట్లు అధికారులు చెబుతున్నారు. తుఫాను తీరందాటే సమయంలో గంటకు 100-110 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. . అల్పపీడనం కారణంగా సముద్రం అలజడిగా ఉంటుందని.. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు.తూర్పుమధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం అక్టోబరు 24 %-% 25న పూరీ %-% సాగర్ ద్వీపం మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.. దీని ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లోని కొన్ని చోట్ల భారీ వర్షాలు, మిగిలిన చోట్ల విస్తారంగా తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. పశ్చిమమధ్య బంగాళాఖాతం తీరాల వెంబడి గంటకు 40-60కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని.. సముద్రం అలజడిగా ఉంటుందని తెలిపారు. అక్టోబరు 25 వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగినజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డు సేవలను అందుబాటులోకి తేవాలి..



**-జిల్లా భవన నిర్మాణ రంగంసంఘం సిఐ టీ, యు జిల్లా కమిటీ డిమాండ్**

**వేములవాడ, అక్టోబర్ 22 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో లేబర్ వెల్ఫేర్ బోర్డు సంక్షేమ సేవలు గత రెండు నెలల నుంచి సేవలు నిలుపుదల చేయడం వల్ల ఈ జిల్లాలోని భవనిర్మాణరంగం కార్మికులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు, కొత్త లేబర్ కార్డులు కావచ్చు, రెన్యువల్, ప్రమాద బీమా సౌకర్యం అటువంటి క్లైములు ఇంకా అనేక సమస్యలు ఎదుర్కొంటున్న కూడా ఈ ప్రభుత్వం ఇప్పటివరకు అందులో జరుగుతున్న జాప్యం పై లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు వివరణ ఇవ్వకపోవడం చాలా బాధాకరం. మరి దీనివల్ల ఈ రంగంలో పని చేస్తున్నటువంటి అసంఘటిత కార్మికులు అనేక రకాల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన లేబర్ బోర్డ్ సేవలు వినియోగంలోకితీసుకురావాలని భవన నిర్మాణ రంగం జిల్లా సిఐటి యు కమిటీ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా భవన నిర్మాణం సంఘం సహాయ కార్యదర్శి గురజాల శ్రీధర్, మరియు భవనిర్మాణ కార్మికులు బొజ్జ శీను,బొడ్డు రాజలింగం, అల్వాల అంజయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి పీ.హెచ్.సీ. సిద్ధం చేయాలి



**-చందుర్తి పీ.హెచ్.సీ నూతన భవన పనుల పరిశీలన..**
**-రుద్రంగి కే.జీ.బీ.వీ. ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**

**వేములవాడ, అక్టోబర్ 22 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
చందుర్తి మండల కేంద్రంలో పీ హెచ్ సీ నూతన భవన తుది దశ పనులు పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. చందుర్తిలో రూ. 1 కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులను రోడ్స్ అండ్ బిల్డింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టగా, కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవనంలోని అన్ని గదులు, ఆవరణను పరిశీలించారు. దవాఖాన ఆవరణను మొత్తం శుభ్రం చేయించాలని ఎంపీడీఓను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. భవనంలో తుది దశ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. పాత భవనం నుంచి నూతన భవనంలోకి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని వైద్యాధికారి సంపత్ కు సూచించారు.విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలి,విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలని టీచర్లను కలెక్టర్ ఆదేశించారు. రుద్రంగిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. వారిని వివిధ సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. అనంతరం కిచెన్, స్టోర్ రూం పరిశీలించారు. మెనూ ప్రకారం ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నారో తనిఖీ చేశారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారు అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాలయానికి ప్రహరీ నిర్మించాలని కలెక్టర్ కు విద్యాలయం బాధ్యులు విన్నవించారు. ఈ పర్యటనలో ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీఈఓ రమేష్ కుమార్, టీచర్ వనిత తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పండుగ గోడ పత్రిక ఆవిష్కరణ



**జహీరాబాద్, అక్టోబర్ 22 (మన వార్త):**
శ్రామిక్ విజ్ఞానకేంద్రం, జహీరాబాద్ ఆధ్వర్యంలో నవంబర్ 10న జరగనున్న 3వ జహీరాబాద్ పిల్లల పండుగ సందర్భంగా విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు మంగళవారం స్థానిక ఎన్జీఓ కాలని లోని కార్యాలయంలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గతంలో జరిగిన ఈ పండుగలో 80 కి పైగా స్కూల్స్ నుండి 3000 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ మొదలైన 3 కేటగిరీల నుండి 30 కి పైగా ఈవెంట్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పిల్లల పండుగ నవంబర్ 10 ఆదివారం నాడు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పస్తాపూర్ రోడ్ ఆర్ఎల్ఆర్ స్కూల్లో నిర్వహించ నున్నట్లు పిల్లల పండుగ కన్వీనర్ డాక్టర్ ఎ విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ బి రాంచందర్, కార్యదర్శి డాక్టర్ కె శివబాబు, ట్రెజరర్ మహిపాల్, బి వెంకటేశ్, పూలమ్మ, శ్వేత, రామచంద్రయ్య టీచర్, లక్ష్మి టీచర్, నర్సింలు, పవన్, చంద్రశేఖర్ రెడ్డి, ఐ ప్రతాప్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల ప్రతిభాపాటవాలు వీక్షించి ఆశీర్వదించవలసినదిగా డాక్టర్ విజయలక్ష్మి కోరారు.

## కొమరం భీమ్ జయంతి వేడుకలు జరుపుకున్న సిపిఐ నాయకులు...



**నిజాంపేట్, అక్టోబర్ 22(మనవార్త ప్రతినిధి)**
నిజాంపేటట్ కార్పొరేషన్ పరిధిలోని ఇంద్రన్న కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు కొమరం భీమ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అడివిలో పుట్టి, అడవిలో బతికి, అడవికోసం పోరాటం చేసి అడవిలో చనిపోయిన అడవి బిడ్డ గిరిజన జాతి పోరాట యోధుడు, ఆదిలాబాద్ గోండు జాతి ఉద్యమ నాయకుడు, తెలంగాణ సాయుధ పోరాట విప్లవ వీరుడు కొమరం భీమ్ అని కొనియాడారు. జల్ జంగిల్ జమిన్ నినాదాన్ని ఆయుధంగా చేసుకొని ఆదివాసుల హక్కులకు ప్రతికగా నిలిచి, ఆదివాసులకు జీవనధారమైన భూమిని, అడవులను, నిరును కాపాడేందుకై బలమైన పోరాటం చేసిన ఆదివాసీ మణిపూస కొమరం భీమ్ అని అన్నారు. కనుక అయన ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఆశీ యాదయ్య, శేషయ్య, సైదులు, ఖాజా, రసీద్ లక్ష్మయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను బహిరంగ ప్రదేశాలలో వెయ్యవద్దు..



**-కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి..**

**మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 22 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి.ఏ ఎమ్ హెచ్ ఓ.రజిని. ఎస్ ఎస్ ప్రభాకర్. కలిసి మొక్కలు నాటారు. శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని,ఇంటి చెత్తను స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని, పరిశుభ్రత పాటించాలని కార్పొరేటర్ స్థానిక ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తారి, విష్ణు, మల్లేష్ గౌడ్, శరణ గిరి, అరుణ్, సాజిద్, యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకోవాలి



**-ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 22 (మన వార్త ప్రతినిధి)**
సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుపై సింగరేణి యాజమాన్యం తక్షణమే నిర్ణయం తీసుకొని అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్-%ూ×ుఖజ% కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కిష్టాఫర్ లు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు కొత్తగూడెం కార్పోరేట్ లోని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం ఎమ్మెల్యే శ్రీ కూనంనేని సాంబశివరావు గారి విజ్ఞప్తి మేరకు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ చేసిన కృషి వల్ల తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచడానికి ఈనెల 7వ తేదీన స్పష్టమైన హామీని ఇవ్వడం జరిగిందని, పర్మినెంట్ కార్మికుల వేతనాలకు కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలకు మధ్య గల వ్యత్యాసాన్ని తగ్గించడానికి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని తీసుకున్న నిర్ణయం పట్ల సింగరేణి యాజమాన్యం జాప్యం చేయకుండా తక్షణమే నిర్ణయించాలని నాయకులు కోరారు. పెండింగ్ లో ఉన్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని,రాబోయే కాలంలో సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిర్వహించే పోరాటాలకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంజిత్, రాజు, చుక్కయ్య, ఆదిలక్ష్మి, సుజాత, విమలమ్మ,వెంకటేశ్వర్లు, రాము, అన్వర్, విష్ణు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల మహాపాదయాత్రను విజయవంతం చేయండి



**-మొరంపల్లి బంజర్ లో పాదయాత్ర కరపత్రిక ఆవిష్కరణ...**

**(బూర్గంపాడు /మనవార్త,22, అక్టోబర్,24)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ (ఎస్సీ కాలనీలో)ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 25న జాతీయా,మాల మహానాడు, రాష్ట్రఅధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మాలల మహాపాదయాత్ర కరపత్రాలను నేడు బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామంలో గ్రామ పెద్దలు,గ్రామస్తుల, మరియు యువత సమక్షంలో జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ అధ్యక్షతన కరపత్ర,ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాల మహానాడు జిల్లాఅధ్యక్షులు పూల రవీందర్ ఈ ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా వాపోయారు. మాలలందరూ ఐక్యతతో ఈనెల 25న భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు జరగబోయే మహాపాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మొరంపల్లి బంజర గ్రామ మాలలను ఈ కోరడం జరిగింది. అనంతరం పాదయాత్ర కరపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొజ్జ ప్రసాదు,బర్ల బాబు,సెనగ వెంకటేశ్వర్లు,సెనగ బాబు, కుక్కల రామ్మూర్తి, బిల్లా రాము, సెనగ రాంబాబు, పొందు చిట్టిబాబు, శనగ అప్పారావు, బుడిపిటి శ్రీనివాసరావు,కుక్కల వెంకన్న,శనగ వీరకుమార్, పెరుమల అజయ్, పిల్లి లాలయ్య, సాంబ, బొజ్జ ప్రవీణు, వరకా వేణు, రవి కిరణ్, సునీల్, మహిళా నాయకురాలు, పిల్లి ఆదిలక్ష్మి, తుమ్మల పున్నమ్మ,బిల్లా వెంకటరమణ, గొంతెమ్మ, పుట్టి వెంకటరమణ, శనగ నిర్మల , బర్ల నర్సమ్మ, సెనగ సరళ, పుట్టి లావణ్య,బిల్లా నవ్య,బిల్లా నాగవేణి,మరియు గ్రామస్తులు, యువతఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా జగ్గయ్య గారి శేఖర్ గుప్త ఏకగ్రీవం



**-పట్టణ శాఖ అధ్యక్షుడిగా అత్తెల్లి శ్రీనివాస్ గుప్త**

**గజ్వేల్ అక్టోబర్ 22(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా జగ్గయ్యగారి శేఖర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే పట్టణ శాఖ అధ్యక్షులుగా అత్తెల్లి శ్రీనివాస్ గుప్త ఎన్నిక కాగా, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నేతలు గంప శ్రీనివాస్ గుప్త, అయిత రత్నాకర్ గుప్త, జిల్లా అధ్యక్షులు కాచం నవీన్ గుప్త, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ మండల, పట్టణ శాఖ ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు ఏకగ్రీవం అవడం సంతోషంగా ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆర్యవైశ్యులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అయితే నూతనంగా ఎన్నికైన కార్యవర్గాలు గజ్వేల్ పేద ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు పదవులకు వన్నె తేవాలని ఆకాంక్షించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని స్పష్టం చేయగా, తమపై నమ్మకం ఉంచి మండల, పట్టణ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఆర్యవైశ్యులకు అధ్యక్షులు జగ్గయ్య గారి శేఖర్ గుప్త, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మంకాల శ్రీనివాస్ గుప్త, సముద్రాల హరినాథ్ గుప్త, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రావికంటి చంద్ర శేఖర్ గుప్త పాల్గొన్నారు.గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడుగా జగ్గయ్యగారి శేఖర్ గుప్త, ఉపాధ్యక్షుడు మల్యాల వెంకటేశం గుప్త, ప్రధాన కార్యదర్శిగా సూర ఆంజనేయులు గుప్త, కోశాధికారి గంగిశెట్టి వెంకటేశం గుప్తలతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడుగా అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, ఉపాధ్యక్షుడుగా అయిత సత్యనారాయణ గుప్త, ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్ గుప్త, కోశాధికారి కొమురవెల్లి రమేష్ గుప్త ఎన్నిక కయ్యారు. సలహాదారులు, సీనియర్ నాయకులు సిద్ది బిక్షపతి గుప్త, అత్తెల్లి లక్ష్మయ్య గుప్త, మరుమాముల ఓంకార్ గుప్త, మహంకాళి శ్రీనివాస్ గుప్త, కొమురవెల్లి శంకరయ్య గుప్త, భద్రయ్య గుప్త, కైలాస ప్రశాంత్ గుప్త, ఉమేష్ గుప్త, సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బంది కుటుంబాన్ని పరామర్శ..



**జమ్మికుంట, అక్టోబర్ 22( మన వార్త ప్రతినిధి):**
ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మున్సిపల్ సిబ్బంది ఎర్ర రాజకొమురయ్య కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు పరామర్శించి ఆయన కొమురయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. చైర్మెన్ పాటు మున్సిపల్ కమీషనర్ ఎం డీ అయాజ్,కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ ,నాయకులు భోగం వెంకటేష్ నివాళులు అర్పించారు.

## బాచుపల్లి మండలంలో ఘనంగా హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,22,(మన వార్త)**
కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పుట్టినరోజు వేడుకలు బాచుపల్లి మండలంలో ఘనంగా జరిగాయి.
డబుల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద.బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద లబ్ధిదారులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, అశోక్ కుమార్, రవీందర్ బాబు, జయ రాజు, మోహన్, అశోక్ రావు, స్వామి తదితరులు పాల్గొన్నారు.ప్రగతి నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థిని, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ బిఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరెడ్డి, నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ నీరుడు యాదగిరి,కేసిఆర్ వీరాభిమాన సంఘం అధ్యక్షుడు జలగం చంద్రయ్య, మైనారిటీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ సలీం పాషా, 23వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంకురి కురుమూర్తి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తల్లి మృతి బాధాకరం..

**కరీంనగర్, అక్టోబర్ 22( మన వార్త ప్రతినిధి):**
మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తల్లి గంగుల నర్సమ్మ మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు విచారం వ్యక్తం చేశారు. నర్సమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గంగుల కమలాకర్ తో పాటు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని దేవుడిని ప్రార్థించారు.

## దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొన్న బెంద్రం తిరుపతిరెడ్డి



**ఇల్లంతకుంట అక్టోబర్: 22( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని వల్లంపట్ల గ్రామంలో ఆకస్మికంగ మరణించిన యువకుడి దహన సంస్కారాలలో పాల్గొని 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన బి.టి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బెంద్రం తిరుపతిరెడ్డి. చిన్ననాడే తల్లి తండ్రులను కోల్పోయి ఈనాడు అన్నను కూడా కోల్పోయి ఒంటరైనా చిన్నారి చెల్లిని ఓదార్చిన బెంద్రం తిరుపతి రెడ్డి. అమ్మ నాన్న లను కోల్పోయి చెల్లికి తోడుగా వున్న అన్న సైతం అకాల మరణంతో ఒంటరైనా చిన్నారి సంజనకు ఎల్లప్పుడూ మేము అండగా ఉంటామని అన్నారు.

## సంక్షేమ నాయకునికి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,22,(మన వార్త)**
పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వారి ఇళ్లలో నిర్వహించనున్న శుభకార్యాలకు ఎమ్మెల్యే ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం




**గజ్వేల్ అక్టోబర్ 22(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని సీఐ సైదా అధ్యక్షతన ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసిపి పురుషోత్తం రెడ్డి హాజరయ్యారు,ఇట్టి కార్యక్రమానికి సెయింట్ మేరీ స్కూల్ , మహతి స్కూల్ , కృష్ణవేణి టాలెంట్ ,పాఠశాల నుండి సుమారు 150 ,మంది విద్యార్థులు, పాల్గొన్నారు వారికి పోలీస్ స్టేషన్ కార్యకలాపాల గురించి ,ఎసిపి పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ సిఐ, సైదా , ట్రాఫిక్ సిఐ మురళి , రూరల్ సీఐ ముత్యంరాజ్ , మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, మత్తు పదార్థాల జోలికి పోకుండా ఉండాలని వాటి వల్ల జరిగే నష్టం గురించి వివరించారు, విద్యార్థినీ విద్యార్థులకు పోలీసుల ఆయుధ పరికరాలు ఉపయోగించే విధానం వివరించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్, క్రైమ్ , పోలీసు బృందం ,మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరిన ఈటల



**జమ్మికుంట, అక్టోబర్ 22( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణానికి చెందిన తులసి రాజేందర్ దుర్గ దంపతుల చిన్న కుమారుడు తులసి రఘురామ్ శర్మ మాచనపల్లి గ్రామ పరిదిలోని ఎడ్లపల్లె పట్టణంలోని శ్రీ అభాయాంజనేయస్వామి దేవాలయంలో ధూప దీప నైవేద్య అర్చకులుగా పనిచేస్తున్నారు. గత 10 రోజులక్రింతం అతడు తీవ్ర అనారోగ్యానికి గురిఅయి జీ.బీ.ఎస్ .గులియన్ బేరో సింద్రోమ్ వ్యాదిగా యశోదా హాస్పటల్ వైద్యులు తెలిపారు. ప్రాణాపాయ స్తితిలో ఉన్న అతని చికిత్సకై 20లక్షల వరకు అవుతుందని అంత ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో ఖర్చు పెట్టుకునే స్తోమత లేకపోవడం వలన దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. విషయం తెలుసుకున్న మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ మంగళవారం ఫోన్లో ఆసుపత్రి యజమాన్యం తో మాట్లాడి రఘురాం శర్మ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ కు సూచించారు.నా వంతు ఆర్థిక సహాయం కూడా చేస్తానని మాటిచ్చి వారి కుటుంబానికి ధైర్యం చెప్పాడు. ఈ కార్యక్రమంలో తులసి రాజేందర్ శర్మ ,బీజేపీ నాయకులు ఉడుగుల మహేందర్, పొనగంటి రవికుమార్, ఆకుల పోచయ్య, రావుల మహిపాల్ పాల్గొన్నారు.

## వివిధ కాలనీలోని పరిశీలించిన కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్..



**మల్కాజ్గిరి జిల్లా మన వార్త ప్రతినిధి అంతోని** : అల్వాల్ సర్కిల్ లోని 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ఎస్టీ బస్తి ఏకలవ్య నగర్, హరిజన్ బస్తి మచ్చ బొల్లారం , కృష్ణానగర్ కాలనీలలో నాలాను ప్రారంభించేందుకు ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ, శ్రీ శ్రీ కాంతి డి ఈ ప్రశాంతి. ఏ ఈ రవళి, వర్క్ ఇన్స్పెక్టర్, సానిటరీ అధికారులు ప్రభాకర్ ఎన్ ఎన్, గణేష్, శ్రీశైలం,వెంకటేష్,సందీప్ రెడ్డి,వెంకటేష్గౌ డ్,నవీన్,సుదర్శన్,దేవా,శంకర్,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసినవున్న ఇంట్లో దొంగతనం..



**జమ్మికుంట, అక్టోబర్ 22( మన వార్త ప్రతినిధి):**
తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు పడి నగదు వెండి ఎత్తుకెళ్ళినట్లు పట్టణ సీఐ రవి తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసం ఉంటున్న భోగం లక్ష్మి ఈనెల 18న ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళుతున్నానని ఇంటి దగ్గరలో ఉన్న తన కూతురిని ఇంటి వైపు చూడమని చెప్పి ఊరెళ్ళింది. కూతురు లక్ష్మి మంగళవారం ఇంటికి వెళ్లి చూడగా తాళం పగలగొట్టి ఉండడం చూసి తల్లికి తెలుపగానే లక్ష్మి వచ్చి చూడగా తొమ్మిది వేల నగదు, 1100 రూపాయల విలువ గల వెండి వస్తువులు పోయినాయని భోగం లక్ష్మి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## జిల్లాలో మోడల్ పోలీస్ స్టేషన్ మర్కుక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**గజ్వేల్ అక్టోబర్ 22(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్,గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, సిబ్బందితో కలసి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధుల గురించి, పోలీస్ స్టేషన్ ఫంక్షన్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ రూమ్, రైటర్ రూమ్, లాకప్, రిసెప్షన్, మరియు పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, నూతన చట్టాల గురించి, టెక్నాలజీ మిన్ను రెస్ట్ రూమ్ ఓపెన్ జిమ్ కంప్యూటర్ సెక్షన్, విఐపి లాంచ్, విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాల ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు ప్రజల ధనమాన ప్రాణ రక్షణ గురించి ఎల్లవేళలా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఏదైనా రక్షణ అవసరం ఉంటే పోలీసుల సహాయం కావాలనుకుంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు.

## ప్రయాణ దూరం తగ్గించవచ్చు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,22,(మన వార్త)**
పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని లింకు రోడ్ల పనులపై ఎమ్మెల్యే కెపి. వివేకానంద హైదరాబాద్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ ఆర్ డి సి ఎల్), జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

అభివృద్ధి పనుల్లో భాగంగా. ఎన్. హెచ్ 44 నుంచి ఫాక్స్ సాగర్ మీదుగా రాంరెడ్డి నగర్ ఇండస్ట్రియల్ ఏరియా వరకు 29 కోట్లతో. కైసర్ నగర్ హనుమాన్ టెంపుల్ నుంచి గాజులరామారం మిథిలా నగర్ వరకు 36 కోట్లతో. ప్రగతి నగర్ నుంచి ఎల్లమ్మ బండమీదుగా మహాదేవపురం వెటర్నరీ హాస్పిటల్ వరకు 30 కోట్ల రూపాయలతో లింకు రోడ్డు పనులను చేపట్టనుండగా అదేవిధంగా భూదేవి హిల్స్ లింకు రోడ్డు పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ లింకు రోడ్ల అభివృద్ధితో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతోపాటు దూరం తగ్గుతుందన్నారు. లింక్ రోడ్డు పనుల అభివృద్ధిపై అధికారులు ఇతర విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎవ్వరికీ అసౌకర్యం కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, డిప్యూటీ కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, టౌన్ ప్లానింగ్ ఏసిపి సురేందర్ రెడ్డి, టిపిఎస్ రమేష్, న్యాక్ ఇంజనీర్ జయశ్రీ , విజయ్ కుమార్, విట్టలయ్య, హెచ్ఆర్డి సిఎల్ అధికారులు జెరేమయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,22,(మన వార్త)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లోని చెరుకుపల్లి కాలనీలో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి ఫండ్స్ మంజూరు చేయించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం చెరుకుపల్లి కాలనీ అసోసియేషన్ సభ్యులు నియోజకవర్గ ఇంచార్జి హన్మంతన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ మహమ్మద్ జాకీర్, చెరుకుపల్లి కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మీసాల రాములు, జనరల్ సెక్రెటరీ సూర్య బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లేష్, రాందాస్, సంగమ్మ, రాజు, అక్బర్ హుస్సేన్, ఈశ్వర్, సుబ్బారావు, శ్రీనివాస్ గుప్తా, వీరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గంగుల కమలాకర్ కు మాతృ వియోగం..



**కరీంనగర్, అక్టోబర్ 22( మన వార్త ప్రతినిధి):**
కరీంనగర్ లోని క్రిస్టియన్ కాలనీలో ఈ రోజు ఉదయం మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి గంగుల లక్ష్మి నర్సమ్మ అనారోగ్యం తో మంగళవారం మృతి చెందారు. గంగుల నర్సమ్మ భౌతిక కాయానికి మాజీ మంత్రి కొప్పుల, నగర ప్రథమ పౌరులు మేయర్ యాదగిరి సునీల్ రావు, కొత్తపల్లి చైర్మెన్ రుద్ర రాజు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. లక్ష్మి నర్సమ్మ మరణం పట్ల గంగుల కమలాకర్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నర్సమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి తో పాటు, నగర మేయర్ సునీల్ రావు, నగర బి. ఆర్. ఎస్. పార్టీ అధ్యక్షులు చల్ల హరి శంకర్,పలువురు, ప్రజా ప్రతినిధులు, గంగుల బంధువులు, తదితరులు పాల్గొన్నారు..

## రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం



**శంకరపట్నం,అక్టోబర్ 22 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రైతులను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా ముందుకు సాగుతున్నదని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మంగళవారం శంకరపట్నం మండలంలోని తాడికల్,మొలంగూర్, గద్దపాక,ఆముదాలపల్లి,మెట్ పల్లి,లింగాపూర్, కొత్తగట్టు, కేశవపట్నం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అలాగే మొలంగూర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభించగా, కేశవపట్నంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,, రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుండగా,ప్రతిపక్ష పార్టీలు అడ్డుపడే విధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో తాలు పేరిట క్వింటాలు 5 నుంచి 10 కిలోల వరకు తరుగు తీసి రైతులను నట్టేట ముంచిన గులాబీ నేతలు ఇప్పుడు నిస్సిగ్గుగా నీతులు వల్లిస్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. ప్రజలు ముఖ్యంగా రైతుల ముందుకు వెళ్లేందుకు ముఖం లేని ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవడం లేదంటూ గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన రైతులను కోరారు. పండించిన ధాన్యంలో తేమ,తాలు, మట్టిపెళ్లలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే కోరారు. నాణ్యతను పట్టించుకోకుంటే నష్టపోవాల్సి వస్తుందని ఆయన రైతులు గుర్తు చేశారు. సన్న వడ్లలో దొడ్డు వడ్లు కలపడటం వంటి చర్యలకు రైతులు స్వస్తిపలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, కొత్తగట్టు దేవస్థానం కమిటీ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల వెంకటేశ్వర్లు,జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుజాత, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుడు డాక్టర్ శ్రావణ్,తహసీల్దార్ భాస్కర్, ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రభాకర్, ఈఈ అనితా సింఫ్నూథ్, సింగిల్ విండో చైర్మన్ లు మధుకర్ రెడ్డి,సంజీవరెడ్డి, తిరుపతి రెడ్డి,పార్టీ నాయకులు గట్టు తిరుపతి గౌడ్,నాంపల్లి తిరుపతి, బండారు తిరుపతి,గరిగె ప్రభాకర్, సాంబయ్య, సంతోష్,రమేష్ ,మహేష్, గొట్టె మధు కవ్వ పద్మ, ఇస్సా మొద్దీన్, ఎండీ షారుఖ్, గొడిశాల రాజకొమురయ్య, దుర్గపు తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఎస్సీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ చేసిన కమలాపూర్ ఎంపిడివో



**కమలాపూర్ అక్టోబర్ 22(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**
హానుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని బాలికల ఎస్సీ హాస్టల్ ను కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా హాస్టల్లో మౌలిక వసతులు మరియు బాలికలకు హాస్టల్ లో ఉండే సదుపాయాలను పరిశీలించిన అనంతరం ఎంపీడీవో గుండె బాబు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే రికార్డులను తనిఖీ చేసి పిల్లలకు ఇస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. హాస్టల్ అభివృద్ధికై ఉన్నతాధికారులకు నివేదికనిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ ఫ్లవర్ మంజూదర్ గ్రామ కార్యదర్శి బైరి శ్రీనివాస్ మరియు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు




**ఇల్లంతకుంట అక్టోబర్: 22( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మంగళవారం ఉదయం సుమారు 8 గంటల ప్రాంతంలో గాలిపల్లి నుండి తాళ్లపల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి అనిల్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నాడానే పక్కా సమాచారంతో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఇసుక అక్రమంగా తరలించిన ఓరుగంటి అనిల్ పై కేస్ నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## వేములవాడ పట్టణ అంజనీ నగర్ లో వీధి కుక్కల దాడి..



**ఆరుగురికి గాయాలు ఏరియా ఆసుపత్రికి తరలింపు,**
**వేములవాడ, అక్టోబర్ 22 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలోని అంజనీనగర్ లో మంగళవారం సాయంత్రం వీధి కుక్కలు దాడి చేసి ఆరుగురిని గాయపరచడం జరిగింది. వార్డుకు చెందిన గొర్రె బాబు, అయాన్, సాయి, నవీన్ తదితరులపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. గాయపడ్డ వారిని స్థానికులు ఏరియా ఆసుపత్రికి చికిత్స అందించారు. వీధి కుక్కల పట్ల మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టి ముమ్ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అంజనీ నగర్ వాసులు కోరుతున్నారు.

## ప్రభుత్వ స్థలాలను కాపాడే అధికారులే లేరా...



**రేనుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ**
**హాన వర్తి అక్టోబర్ 22(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**
హసన్ పర్తి మండలం లోని 65వ డివిజన్ ఎల్లాపూర్ డివిజన్ లో గల ప్రభుత్వ అంగడి స్థలం కబ్జా కు గురి అవుతుంది అని పలు మార్లు ఎమ్మార్వో, ఆర్డవో, ప్రజావాణి అధికారులకు మోర పెట్టుకుంటున్న పంచుకోవడం లేదు అని దుర్గాప్రసాద్ వివరించారు వివరాల్లోకి వెళితే 316 సర్వ్ నెంబర్ లోని స్థలాన్ని ప్రయివేట్ సర్వేర్ ప్లాట్ లు చేయటానికి ముగ్గుపొస్తున్నారు .ఎల్లాపూర్ గ్రామం లో గతం లో యుపిఎస్ పాఠశాల వున్నది అప్పుడు వున్నా విద్యాశాఖ మంత్రి మా గ్రామానికి పదో తరగతి పాఠశాలకోసం ఆటస్థలం లేక ఎకరం స్థలం అంగడిజగలో చూపించడం తో పాటు పశువుల దవాఖానకు పదిగుంటలు, అంబేద్కర్ భవనానికి ఐదుగుంటల భూమిని పోను మిగితా స్థలంలో ప్రభుత్వ మరియు పేదల సంక్షేమంకోసం ఉపయోగించాలని అప్పుడున్న సర్పంచ్,వార్డుమెంబర్లు ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానం చేసారు ఇట్టి స్థలంలో ప్రయివేట్ వ్యక్తులు ఈ స్థలాన్ని కబ్జా చేయాలనీ చూస్తున్నారు ఈ స్థలాన్ని అధికారులు కాపాడాలని ఎల్లాపూర్ ప్రజలు వేడుకుంటున్నారు. ఇట్టి విషయం చాలాసార్లు పేపర్లలో న్యూస్ వచ్చిన కూడా ఫలితం లేకపోయింది ప్రస్తుతం గవర్నమెంట్ హైడ్రా పేరుతో అక్రమ కట్టడాలు, కూల్చివేతలు హైదరాబాద్ లో జరగడం చూస్తున్నాం. అటువంటి చట్టం మన వరంగల్ కి కుడా వస్తే ఇలాంటి భూములు కాపాడవచ్చని దుర్గాప్రసాద్ కోరారు.



## వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు.....



**వేములవాడ అక్టోబర్ 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మంగళవారం రోజున వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకొని కోడె ముక్కు చెల్లించుకోవడం జరిగింది. అనంతరం పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు మాట్లాడుతూ పట్టణ ఆర్యవైశ్య సోదర సోదరీమణులకు నా గెలుపుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు మిత్ర బృందం నరాల శ్రీనివాస్, మరియు, కట్కూరి సంతోష్, కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకోవడం జరిగింది.

## బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల నాయకుల సమావేశం...



**కొనరావుపేట్ అక్టోబర్ 22 ( మన వార్తా ప్రతినిధి ప్రదీప్ )**
మంగళవారం రోజున కోనరావుపేట మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకుల సమావేశం జరిగింది ఇట్టి సమావేశానికి వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు గసికంటి అరుణ్ కుమార్ అధ్యక్షత వహించడం జరిగింది ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక స్థానాలను బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని ఇందుకోసం ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పనిచేయాలని అదేవిధంగా ఉత్సాహవంతులు బహుజన వాదులు పార్టీ నిర్మాణంలో తమ వంతు పాత్ర నిర్వహించాలని మండలంలోని అన్ని గ్రామాలలో బహుజన సమాజ్ పార్టీ జండా ఎగరాలని బహుజన రాజ్యాధికారానికి ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పని చేయాలని ఈ సందర్భంగా పేర్కొనడం జరిగింది అదేవిధంగా నూతన మండల కమిటీని ప్రకటించడం జరిగింది. మండల అధ్యక్షులుగా కుమ్మరి దేవదాస్ ఉపాధ్యక్షులుగా దండెం ప్రమోద్ మరియు బడుగు రమేష్. ప్రధాన కార్యదర్శిగా కొమ్ము ప్రశాంత్. కార్యదర్శిగా దొబ్బల దాసు. ప్రచార కార్యదర్శిగా మంగలి రమేష్ గార్లను ఎన్నుకోవడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బడుగు కరుణాకర్,నాయకులు,లచ్చయ్య బడుగు నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# రెవిన్యూ రికార్డుల్లో బతికుండగానే చంపేశారు



**-పురుగుల మందు డబ్బాతో దర్శనమిచ్చిన బాధితుడు**
**గజ్వేల్ అక్టోబర్ 22(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
తాను బతికుండగానే చనిపోయినట్టు రికార్డులు సృష్టించి తన 36 గుంటల వ్యవసాయ పొలాన్ని ఇతరులపై నవోదు చేశారని ఆరోపిస్తూ మంగళవారం ఓ రైతు పురుగుల మందు డబ్బాతో హల్ చల్ చేశాడు. అనంతరం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళనకు దిగగా, ఈ సంఘటన సిద్దిపేట జిల్లా వర్గల్ మండల తాసిల్దార్ కార్యాలయంలో చోటుచేసుకుంది. వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన పోచయ్య అనే రైతు చనిపోయినట్టుగా భావించి ఆయన భూమిని అదే గ్రామానికి చెందిన ఉప్పరి రామస్వామి పేరిట రికార్డుల్లో నమోదు చేసి ధరణి పాస్ బుక్ అందజేశారు. తన పేరుపై ఉన్న భూమిని రెవెన్యూ అధికారులు తనపై కక్షతో మార్చారని బాధితుడు పోచయ్య వాపోయాడు. ఈ ఈ విషయమై కలెక్టర్, తాసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కుటుంబ సభ్యులతో కలిసి పురుగుల మందు సేవించి చనిపోదామని అనుకున్నట్లు బాధితుడు స్పష్టం చేశాడు. కాగా తన పొలంలో తానే కబ్జాలో ఉన్నప్పటికీ న్యాయం జరగడం లేదని, అధికారులు సర్వే కూడా చేసినట్లు వాపోయాడు. గత నాలుగు ఏండ్లుగా రెవెన్యూ అధికారులు తనను ఇబ్బందులకు గురిచేస్తుండడంతో చనిపోవాలని నిర్ణయించుకొని పురుగుల మందు డబ్బాతో వచ్చినట్లు చెప్పాడు. ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ బాలరాజ్ అక్కడికి చేరుకొని రికార్డులను సరి చేయడంతో పాటు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

## 'పల్లె దవఖాన'లతో ప్రజల చెంతకే వైద్యం ఎమ్మెల్యే కవ్వంపలి



**శంకరపట్నంఅక్టోబర్ 22 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
పల్లె దవఖానల ఏర్పాటుతో ప్రజల చెంతకే వైద్యం చేరుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో రూ..20 లక్షలతో నిర్మాణం పూర్తయిన పల్లె దవాఖానను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరాలకు వెళ్లి కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం కోసం లక్షల ఖర్చు పెట్టే భారం ప్రజలకు తగ్గుతుందని తెలిపారు. పల్లె దవఖానలలో ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తారన్నారు గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కేశవపట్నంలో గ్రామపంచాయతీ ఆవరణలో పల్లె దవాఖాన నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత,ప్రదీప్, హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో చందులాల్, మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్, తహసిల్దార్ బత్తుల భాస్కర్, ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రభాకర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, హెల్త్ సూపర్వైజర్లు సరోజన,అనిల్,పంచాయతీ కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్,ఏఎన్ఎం గీత,ఆశ కార్యకర్తలు జాహేదా,సుజాత,స్వరూప,సు లోచన,లక్ష్మి,మల్లీశ్వరి, కాంగ్రెస్ కార్యకర్తలు,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.